# అక్రమ కేసులకు.. వైసీపీ పార్టీ భయపడే ప్రసక్తే లేదు శ్యామల



**కర్నూలు అర్బన్ నవంబర్ 3ప్రభాతవార్త :** గత నెలలో చిన్నటేకూరు గ్రామం దగ్గర జరిగిన బస్సు ఘోర రోడ్డు ప్రమాదం పై ప్రభుత్వాన్ని నిలదీసినందుకు గాను ప్రభుత్వం 27 మంది వైసీపీ నాయకులకు నోటీసులు జారీ చేసిందని కావున విచారణ నిమిత్తమై కర్నూలుకు రావడం జరిగిందని వైయస్సార్సీపీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఆర్. శ్యామల తెలిపారు. విచారణ అనంతరం నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బస్సు ప్రమాదంపై పది సందేహాలను మేము ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు మాకు ఈ నోటీసులు పంపారని, ఇందులో ప్రమాదంపై పది ప్రశ్నలు అడిగినందుకు ప్రభుత్వం మాపై దుర్దేశంతో నోటీసులు ఇచ్చారని ధ్వజమెత్తారు . అనంతరం నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ను వారి స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అక్రమ కేసులకు భయపడేదిలేదని, పార్టీ తరపున కోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. వైయస్సార్సీపీ కార్యకర్తలతో ఐక్యంగా నిలిచి న్యాయం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకట రెడ్డి, సి.వి. రెడ్డి, వైయస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.


కర్నూలు | నంద్యాల
వార్త
4 నవంబర్ 2025 మంగళవారం పేజీలు 4


# కార్తిక దీపం.. దేదీప్యమానం..!

**: నేత్రనంధ భరితం - పుష్కరిణిహారతి**





**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు3, ప్రభాతవార్త**

కార్తిక దీపం దే ద్వీప్యమానం,నేత్రనంద భరితం - పుష్కరిణి హారతి.కార్తిక రెండవ సోమవారం సందర్భంగా పుష్కరిణి వద్ద దేవస్థానం లక్ష దీపోత్సవం మరియు పుష్కరిణిహారతి నిర్వహించింది.లోక కల్యాణం కోసం నిర్వహించ బడుతున్నాయి.

**లక్షదీపోత్సవం:** ఈ దీపోత్సవ కార్య క్రమంలో పుష్కరిణీ ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**పుష్కరిణి హారతి (దశవిధ-హారతులు):** సోమవారం నాడు సాయంత్రం గం.6.30ల నుండి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణీకి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడ్డాయి.కాగా ఈ కార్య క్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి.ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాస రావు, అధికారులు పాల్గొన్నారు .అనంతరం శ్రీస్వామిఅమ్మ వార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరిగింది.అనంతరం ఓంకా ర హారతి, నాగహారతి,త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి, సూర్య హారతి, చంద్ర హారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతులు సమర్పించ బడ్డాయి.

• వివరాలు 2లో

# తక్కెడ..ఎక్కడ..!



- తూనికలు..కొలతల్లో..“చేతివాటం”..
- తక్కెడ రాళ్ల స్థానంలో ఎలాక్ట్రానిక్ కాటాలు..
- నష్టపోతున్న వినియోగదారులు..
- పట్టించుకోని శాఖ అధికారులు..
- కూరగాయలు, నిత్యావసరాల వరకు ఇదే.. తంతు..
- తప్పదని సరిపెట్టుకోవడమేనంటున్న .. ప్రజానీకం..



**కోసిగి, ప్రభాతవార్త :**

“సాంకేతికంగా కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో దీన్ని ఆసరాగా తీసుకుని వ్యాపారస్తులు వినియోగదారులపై ధరాఘాతాలుమోపుతున్నారు.. తదనుగుణంగా వినియోగదారుల జేబులు చిల్లు పడుతోంది.. పండగల సీజన్‌ను అనువుగా తీసుకునిమరింత ధరలు పెంచి మోయలేని భారాన్ని మోపుతున్నా, తప్పని పరిస్థితుల్లో సరిపెట్టుకోవడమే నంటున్నారు వినియోగదారులు.. కూరగాయలు మాత్రమే కాకుండా, నిత్యావసరాలు కూడా తక్కెడ రాళ్లువేసి తూచేవారు..వాటిని ఉపయోగించడంలోటెక్నిక్ ఉపయోగించి కొంత మోసం లేకపోయినా కొంతలో కొంత వినియోగదారుడు సరిపెట్టుకుంటున్నారు.. అయితే మారుతున్న కాలానుగుణంగా తూనికల రాళ్ల స్థానంలో ఎలాక్ట్రానిక్ కాటాలు రంగ ప్రవేశం చేసాయి.. సాంకేతిక పరిజ్ఞానాన్ని అడ్డు పెట్టుకునికొందరు అక్రమార్కులు కాటాలలో కూడా భారీ మోసాలకు పాల్పడుతున్నారు.. తూనికలు, కొలతల శాఖ అధికారులు ఉదాసీనంగావ్యవహరిస్తున్నారని వినియోగదారుల నుండి సర్వత్రా విమర్శలు.. వినిపిస్తున్నాయి.. నామమాత్రపు దాడులతో వారిపై కేసులుబనాయించినప్పటికీ ఈ అక్రమార్కుల దోపిడికి వినియోగదారులు నిత్యం బలి అవుతూనే ఉన్నారు”..

• వివరాలు 2లో

# పోలీస్ పిజిఆర్ఎస్ కు 97 ఫిర్యాదులు ..

**: ప్రజల సమస్యలపై త్వరితగతిన స్పందించాలని ఎస్పీ ఆదేశాలు**

**కర్నూలు, నవంబర్ 03, ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 97 ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో పలు అంశాలు వ్యక్తిగత మోసాలు, ఆస్తి వివాదాలు, దొంగతనాలు, ప్రాణహాని భయాలు వంటి వాటికి సంబంధించినవిగా ఉన్నాయి. ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి, బాధితులకు న్యాయం చేయనున్నామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి సమస్యను సకాలంలో పరిష్కరించాలన్న దిశగా అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉపేంద్రబాబు, సిఐలు శివశంకర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



# మహానందిలో ఎమ్మెల్యే బుడ్డా పూజలు



**మహానంది, నవంబరు 3, ప్రభాతవార్త:** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. కార్తీకమాసం రెండవ సోమవారం మహానంది క్షేత్రానికి వచ్చిన వారికి ఆలయ కార్యాని ర్వాహనాధికారి శ్రీనివాసరెడ్డి, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీదేవిసహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మ, హనుమంతుశర్మల వేదమంత్రోచ్చరణ మధ్య ఈవో స్వామివారి చిత్రపటాన్ని అందజేసి కండువా కప్పి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట కెసి కెనాల్ ప్రాజెక్టు డైరెక్టరు బన్నూరు రామలింగారెడ్డి, మహానంది మండల కనీ ్వనర్ కంచర్ల శివశంకర్ చౌదరి, నరాల మౌలీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ రమాదేవి, ఎంపీడిఓ మహమ్మద్ దౌలా, శ్రీశైలదేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు రవిస్వామి, మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ నాగ భూపాల్‌రెడ్డి, పాణ్యం ప్రసాద్‌రావు మహానంది దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యులు గంగిశెట్టి మల్లిఖార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్యామల జనార్ధన్‌రెడ్డి, వేమూరి కేశాలు, పాశం రాజా, మహేశ్వర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కాంతు, అస్లాం బాషా, నారాయణ గౌడ్, హరినాథ్, సుబ్రమణ్యం, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దహోతూరులో కలశ ప్రతిష్ట కార్యక్రమంలో..ఎమ్మెల్యే



**ఆలూరు,నవంబరు 3,ప్రభాతవార్త:** ఆలూరు మండల పరిధిలోని పెద్దహోతూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఉచ్చినప్ప తాత ఆలయానికి నూతనంగా ఏర్పాటు చేసిన గోపురం మరియు మహా కలశ ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, కో-కన్వీనర్ వీరేష్, పెద్దహోతూరు ఎంపిటిసి, వైసిపి నాయకులుచ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరుకులపాడు శివాలయంలో పూజలు

**: మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి**

**వెల్దుర్తి,నవంబర్3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామ శివాలయంలో కారీ ్తకమాసం రెండో సోమవారం పురస్కరించుకొని శివలింగానికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.శివలింగానికి అభిషేకం చేసి దీపారాధన చేశారు.ఆలయ ప్రాంగణంలో కుటుంబసభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కార్తీకదీపాలు వెలిగించారు.ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని ప్రార్థించారు.

# వైయస్సార్సీపి శ్యామలపై.. విచారణ

**: బస్సు దగ్ధంపై సోషల్ మీడియా పోస్టులపై కేసు నమోదు**

**: కర్నూలు డిఎస్పి ఆఫీసులో రెండు గంటల పాటు విచారణ**



**కర్నూలు, నవంబర్ 03, ప్రభాతవార్త :** వైయస్సార్సీపి అధికార ప్రతినిధి యాంకర్ శ్యామలను కర్నూలు పోలీసులు విచారించారు బస్సు దగ్ధం సంఘటనపై సోషల్ మీడియాలో ఆమె పెట్టిన పోస్ట్ లపై కర్నూలు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు ఆ మేరకు ఆమెకు నోటీసులు అందించారు నోటీసులు తీసుకున్న ఆమె సోమవారం మధ్యాహ్నం కర్నూల్ డిఎస్పి కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. కర్నూలు డీఎస్పీ ఆఫీసులో రెండు గంటల పాటు శ్యామలను డీఎస్పీ బాబు ప్రసాద్ విచారించారు. దాదాపు 65 ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. బస్సు ప్రమాదం ఘటనకు సంబంధించి చేసిన వ్యాఖ్యలపై ఆధారాలు చూపాలని డీఎస్పీ కోరినట్లు సమాచారం. విచారణ అనంతరం శ్యామల మీడియాతో మాట్లాడుతూ.. విచారణలో పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని అన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపలేదా?.. బైకర్ మద్యం తాగలేదా ? అంటూ ఆమె మీడియా ముందు ప్రశ్నించారు ఇలాంటి కేసులకు తమ పార్టీ భయపడదని తమ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాడుతామని ఆమె అన్నారు. ఆమె సోషల్ మీడియాలో పెట్టిన ప్రతి పోస్టు పై స్పష్టత ఉందన్నారు. వాడు ప్రశ్నించిన ప్రతి ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు సమాధానం చెప్పకుండా ఇలా కేసులు పెడితే భయపడమని శ్యామల స్పష్టం చేశారు ఏది ఏమైనా శ్యామల విచారణతో అదే కేసులోని మిగిలిన వారు అప్రమత్తమయ్యారు.బస్సు దగ్ధం సంఘటనలు బైకర్ శివశంకర్ అక్కడే మందు బాటిల్ తీసుకున్నట్లు ఫోటోలను సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. అంతేకాదు దానికి సంబంధించి పలు కథనాలు ప్రచురించారు. ఈ వ్యవహారంపై కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ లో పేరు పోగు వనములయ్య ఫిర్యాదుతో కేసు నమోదు అయ్యింది. సోషల్ మీడియాలో అవస్తవాలను ప్రచారం చేశారని అందులో పేర్కొన్నారు. ఈ క్రమంలో 27 మందిపై కేసు నమోదు అయ్యింది.ఎఫ్ఎఆర్ కాపీలో 352,353 (1) 196(1),61(2), బి ఎన్ ఎస్ మేరకు కేసు నమోదు చేశారు. వైసీపీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్న ఏ1 సీవీ రెడ్డి, ఏ2 కొండూరి గోపికృష్ణ, ఏ3 యాంకర్ శ్యామల పేర్లు ప్రస్తావించారు. వైసీపీ సోషల్ మీడియా, జగనన్న కనెక్ట్, వివిధ మీడియా ఛానళ్లపై కేసులు రిజిస్టర్ చేశారు. ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ఎక్స్, యూట్యూబ్ ద్వారా వార్తలు ప్రసారం చేయడంతో కేసులు నమోదు అయ్యాయి.

# సమస్యలు వేగంగా పరిష్కరించాలి..

**: పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అధికారులను ఆదేశించిన.. జిల్లా కలెక్టర్ సిరి**

**కర్నూలు, నవంబర్ 03, ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకూడదని, ప్రతి అర్జీని వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలు వచ్చిన వెంటనే చర్యలు ప్రారంభించి, సంబంధిత అధికారులు స్వయంగా అర్జీదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. సమస్యలు రీఓపెన్ కాకుండా, శాశ్వత పరిష్కారాలు చూపాలని, గడువు దాటే వరకు ఏ అర్జీ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. సీఎం వో అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్యతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# భక్తిధాయకం - కార్తీక సోమవారం..!

**: పుణ్యస్నానాలతో పులకించిన పాతాళగంగ**







**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు3,ప్రభాతవార్త** కార్తికమాసంలో రెండవ సోమవారంనాడు భక్తులు వేకువజామునుండే అధిక సంఖ్యాలో ఆలయాన్ని సందర్శించారు.అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలాచరించుకోని శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకున్నారు.

**దర శనం ఏర్పాట్లు:** కార్తికమాసంలో ప్రభుత్వసెవలవు దినాలు,కార్తిక సోమవారాలు మరియు కార్తీకపౌర్ణమీ రోజులలో భక్తులు అదిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది.భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

**వేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తేరచి ప్రాత:** కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం.4:30ల నుంచి సాయంత్రం గం.4:00ల వరకు దర్శనాలను కొనసాగించారు.అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5:30ల నుంచి రాత్రి గం.10:30ల వరకు దర్శనాలు జరిగాయి.అదే విధంగా కార్తికమాస రద్దీరోజుల్లో శని,ఆది, సోమవారాలల్లో శుద్దఏకాదశి,కార్తిక పౌర్ణమి మొదలైన రోజులలో(కార్తికమాసంలో మొత్తం 16 రోజులు) స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయడం జరిగింది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించ బడ్డాయి.దాదాపుగా కార్యలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు.

**క్యూలైన్లలో అల్పాహారం:** కార్తికమాసమంతా క్యూకాం ప్లేక్స్‌లో వేచిఉండే భక్తులకు అల్పాహారం మరియు మంచీనీరు అందజేయబడుతున్నాయి. అలాగే ఈ ఉదయం నుంచే భక్తులకు వేడిపాలను కూడా అందజేయడం జరిగింది.

**కార్తికదీపోత్సవం:** భక్తులకు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడవీది మరియు గంగధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

**అన్నప్రసాద వితరణ:** భక్తులకు అన్నదాన భవనంలో ఉదయం 10:30 నుండి అన్నప్రసాదాల వితరరణ చేస్తున్నారు.అలాగే సాయంత్రం గం.6:30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసారు.

**లడ్డుప్రసాదాలు:** కార్తీకమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకోని అవసరమైన సంఖ్యాలో లడ్డు ప్రసాదాలు సిద్దం చేయబడ్డాయి.మొత్తం 10 కౌంటర్ల ద్వారా ప్రసాదాలు అందజేసారు.

# పత్తి రైతుల సమస్యను.. పరిష్కరించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు నవంబర్ 03 ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సీసీఐ కేంద్రంలో పత్తి రైతుల సమస్యను పరిష్కరించి పత్తి అమ్ముకోవడానికి సహకారం అందించారు...సీసీఐ ద్వారా ప్రభుత్వం పత్తికి కనీస మద్దతు కలిపిస్తున్న నేపథ్యంలో రైతులు ఈ క్రాప్ లో నమోదు చేసుకొని, కాపస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకున్నారు..స్లాట్ లో సోమవారం డేట్ రావడంతో పత్తిని అమ్ముకోవడానికి రైతులు గూడూరు మండలం పెంచికలపాడు లోని సీసీఐ కేంద్రానికి తీసుకొచ్చారు... అయితే స్లాట్ డేట్ వచ్చినట్లు తమకు వివరాలు రాలేదంటూ అక్కడి అధికారులు చెప్పడం తో, తమకు స్లాట్ బుక్ అయినట్లు మెసేజ్ లు వచ్చాయని, ఇక్కడికి వస్తే అధికారులు పత్తి కొనుగోలు చేయడం లేదంటూ మళ్ళి వెనకకు తీసుకెళ్తే రవాణా ఖర్చులతో నష్టపోతామంటూ పత్తి రైతులు రోడ్డు పై బైటయించి నిరసనకు దిగారు...అటుగా వెళ్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు..అనంతరం రైతులతో పాటు సీసీఐ కేంద్రానికి వెళ్లి అక్కడి అధికారులను అడగగా సాంకేతిక లోపం కారణంగా ఇలా జరిగి ఉంటుందని తెలిపారు.. దీంతో ఆయన వెంటనే ఢిల్లీలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్.సిరి కి ఫోన్ చేసి సమస్యను తెలిపి పరిష్కరించాలని కోరారు..దీని పై స్పందించిన వారు స్లాట్ బుక్ అయినట్లు మెసేజ్ లు వచ్చిన రైతులు పత్తిని కొనుగోలు చెయాలని అక్కడి అధికారులను ఆదేశించారు... దీంతో పత్తిని కొనుగోలు చేయగా, తమ సమస్యను పరిష్కరించిన ఎంపీ నాగరాజుకు పత్తి రైతులు కృతజ్ఞతలు తెలిపారు...



# వెనుకబడిన కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి 20వేల కోట్ల నిధులు కేటాయించాలి

**: వేదావతి గుండ్రేవుల ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి : జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి : ఏఐవైఎఫ్**




**కర్నూలు, నవంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి :** అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి 20వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి, జిల్లాలో పెండింగ్లో ఉన్న వేదవతి గుండ్రేవుల ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ జిల్లా వ్యాప్త ఆందోళనలో భాగంగా కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బి నాగరాజు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇ శ్రీరాములు కె శ్రీనివాసులు మాట్లాడుతూ ఒకప్పటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని ప్రస్తుతం పాలకుల నిర్లక్ష్యం వల్ల దేశంలోనే అత్యధిక వెనుకబడిన జిల్లాగా ప్రభుత్వ లెక్కలు చెప్తా ఉన్నప్పటికీ జిల్లా సమగ్ర అభివృద్ధి గురించి పాలకులు పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు ఎన్నికలకు ముందు రాజకీయ నాయకులకి సాగునీటి ప్రాజెక్టులు గుర్తొస్తాయి తప్ప అధికారం చేపట్టినాక మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో వైసీపీ ప్రభుత్వం హాయంలో వేదవతి ప్రాజెక్టు కోసం పనులు ప్రారంభిం చినపటికీ గత ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ప్రాజెక్టు పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వేదవతి గుండ్రేవుల ఆర్డీఎస్ కుడి కాలువ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 17 నెలలు గడుస్తా ఉన్న ఇప్పటివరకు ప్రాజెక్టుల గురించి పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రాజెక్టులు అడ్డం పెట్టుకొని అధికారుల పార్టీలోకి మారడానికి, అధికారం చేపట్టడానికి ఉపయోగ పడుతుంది తప్ప వాటిని పూర్తి చేయడం లో చిత్తశుద్ధి లేదన్నారు, రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసినప్పటికీ కర్నూలు జిల్లాలో వర్షపు నీటిని ఒడిసి పట్టి సాగునీటికి ఉపయోగించు కోవడానికి సరైన ప్రాజెక్టు లేక ఇప్పటికే జిల్లా పశ్చిమ ప్రాంతంలో వలసలు ప్రారంభమ య్యాయని కావున పాలకులు ముద్రునిద్ర విడనాడి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంతో పాటు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం పత్తికొండలో పూర్తిస్థాయిలో టమోటా జ్యూస్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని, ఎమ్మిగనూరులో టెక్స్ టైల్స్ పరిశ్రమను, ఆలూరులో జింకల పార్కును, ఆదోనిలో మూతబడిన పరిశ్రమలను తెరిపించాలని, ఓర్వకల్లు పారిశ్రామిక హబ్ లో ఏర్పాటయ్యు నూతన పరిశ్రమలలో స్థానిక యువతకే 75 శాతం ఉద్యోగ అవకాశాలు ఇచ్చే జీవో విడుదల తేవాలని ఏఐవైఎఫ్ గా డిమాండ్ అదేవిధంగా కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి 20వేల కోట్లు నిధులు కేటాయించి నూతన పరిశ్రమలు ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారి డిమాండ్ చేశారు అలాకాకుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి ఏఐవైఎఫ్గా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఏఐవైఎఫ్ నగర నాయకులు శ్రీకాంత్, చంటి, అఖిల్, కృష్ణ, సురేంద్ర యాదవ్, రసూల్, నాగేశ్వరరావు, ప్రభాకర్, కాసిం, వీరయ్య, రాజ్ కుమార్, గౌస్ ప్రశాంత్, అంజి, శివ పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం చేయండి..!

**– పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి**



**వెల్దుర్తి, నవంబర్ 3, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని సహస్ర అనే ప్రైవేట్ వైద్యశాలలో చేరిన వారికి మెరుగైన వైద్యసేవలు చేయాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి వైద్యులకు సూచించారు.పత్తికొండ నియోజకవర్గం పందికోనకు చెందిన వైకాపా కార్యకర్త ఉచ్చురప్ప సతీమణి భవాని అనారోగ్యంతో, వెల్దుర్తి మండలం శ్రీరంగాపురం వైకాపా నాయకులు తిప్పయ్య కిడ్నీ సమస్యలతో వైద్యం చేయించుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి సోమవారం ఆ వైద్యశాలకు వెళ్లారు.వారిని ఆమె పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.ఏమైనా సమస్యలు వస్తే దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి కుటుంబం ఉందని మరవవద్దన్నారు. అర్ధరాత్రి అయిన మా ఇంటి తలుపులు తట్టాలని మీకు మా కుటుంబం అండగా ఉంటుందన్నారు.

## పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని..



**కర్నూలు, నవంబర్ 03, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు నగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్నటువంటి పర్మినెంట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ము నెప్ప,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుల్లగం మద్దిలేటి ఎఐటియుసి నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, నగర ఉప ప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు మున్సిపల్ యూనియన్ నాయకులు బాబూలాల్ నేడు మున్సిపల్ కార్యాలయంలో అదనపు కమిషనర్ కు ఆర్జీవి కృష్ణ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎస్. మునేప్ప మాట్లాడుతూ పెరిగిన కర్నూలు ఇస్తార విస్తరణ కు అనుగుణంగా పారిశుద్ధ కార్మికులను నియమించి కార్మికులకు పని భారం తగ్గించాలని వారు కమిషనర్ను కోరారు. అదే విధంగా పారిశుద్ధ కార్మికులకు వీల్ బేరర్స్ ఇతర పనిముట్లు ఇవ్వాలని మరియు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహించినటువంటి కార్మికులకు ఎన్నికల భత్యం డబ్బులు చెల్లించాలని, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లోఉన్న కొబ్బరినూనె సబ్బులు కార్మికులకు ఇవ్వాలని, విధులు నిర్వహిస్తూ మరణించిన ఔట్సోర్సింగ్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించాలని, పర్మినెంట్ కార్మికులకు ఏపీ ఎల్ఐసి బాండ్లను ఇవ్వాలని,పెండింగ్లో ఉన్న 8,16,24 సెలక్షన్ గ్రేడ్లు ఇవ్వాలని వారు కమిషనర్ ని కోరారు. ఈ న్యాయమైన కార్మికుల సమస్యలు పరిష్కారం చేయని యెడల ఏఐటీయూసీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి నిరసనలు ఆందోళనకు కొనుక్కుంటామని వారు తెలియజేశారు.

## రెండవ పంటకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి..!

**: డీసీ చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి**



**పెద్దకడబూరు, నవంబర్ 3, ప్రభాతవార్త:** ఎల్ ఎల్ సి ద్వారా రైతులకు రెండవ పంటకు సాగునీరు అందించి అన్నదాతలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గేట్లు మరమ్మతుల పేరుతో నీటిని బంద్ చేస్తామని చెప్పడం భావ్యం కాదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డీసీ చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి ఇరిగేషన్ ఉన్నత అధికారులను కోరారు సోమవారం ఎల్ఎల్సి కి సాగునీరు విడుదల విషయమై ఆదోనిలో సమావేశమై చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోయారని కాబట్టి కనీసం రెండవ పంట కైనా సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఎల్ ఎల్ సి కాల్వకు మార్చి చివరి వరకు నీరు అందించడం వల్ల రైతులకు ప్రజలకు సాగునీరు తాగునీరు అందుతుందన్నారు తుంగభద్ర ప్రాజెక్టుకు గేట్లు నిర్మించేందుకు డిసెంబర్ ఆఖరికి నీటిని బంద్ చేస్తామని అధికారులు చెబుతున్నారని గేటు పెట్టడానికి మూడు నెలలు సమయం పడితే నీటిని మార్చి చివరి వరకు అందించి వచ్చే ఖరీఫ్ పంటకు ఆగస్టులో నీటిని వదిలినా రైతులకు ఇబ్బంది ఉండదు అన్నారు సమావేశంలో తప్పనిసరిగా సాగు నీటిని మార్చి చివరి వరకు అందించాలని తీర్మానం చేయడం జరిగిందని ఈ విషయమై రేపు జిల్లా కలెక్టర్ గారిని త్వరలోనే నీటిపారుదల శాఖ మంత్రిని కలవడం జరుగుతుందన్నారు.

## యాగంటి ఉమామహేశ్వరస్వామిని దర్శించుకున్న బీసీ దంపతులు



**బనగానపల్లె, నవంబరు 3,ప్రభాతవార్త:** కార్తీకసోమవారాన్ని పురస్కరించుకొని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి ఉమామహేశ్వరస్వామి వార్లను రాష్ట్రరోడ్ల భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఆయన సతీమణి బీసీ ఇందిరమ్మ సతీసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం చేరుకోగానే ఆలయకార్య నిర్వాహణ అధికారి, యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్‌శర్మ, సత్యనారాయణశర్మ, కిశోర్‌శర్మ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఉమా మహేశ్వరస్వామివారికి యాగంటి బసవన్నకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆశీస్సులు రాష్ట్రంలో ప్రతిఒక్కరిపై ఉండాలని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్‌బాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహానందిలో ప్రముఖుల పూజలు



**మహానంది, నవంబరు 3, ప్రభాతవార్త:** కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముఖులు పూజలు నిర్వహించారు. నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్‌బాబు, దొర్నిపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, అడ్వకేట్ కాకర్ల రమేష్ చౌదరిలు విడి విడిగా శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేదపండితుల ఆశీర్వచనం మధ్య స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మసూత్ర లింగ ప్రతిష్టాపన



**కౌతాళం, నవంబరు03, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వరస్వామి వారి బ్రహ్మసూత్ర లింగ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. బ్రహ్మసూత్ర లింగ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ స్వామివారి ఆశీస్సులు కలగాలని మొక్కుకున్నట్లు తెలిపారు.కౌతాళం వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి, సర్పంచ్ పాల్‌దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, ఎమ్మెల్యే పి.ఎ.వెంకటరామిరెడ్డి, మాజీ హైస్కూల్ చైర్మన్ వడ్డే రాము, ఉమాపతి, వైఎస్సార్సీపీ టీఎన్‌యూ లీడర్ వడ్డే చిన్నహుసేని, లింగారెడ్డి, నర్సిరెడ్డి, పాలురెడ్డి, మదిరె ఎంపీటీసీ మూకన్న, మండల నాయకులు రామకృష్ణ, వడ్డే అంజి, ఎంపీపీ హైస్కూల్ చైర్మన్ ఈరన్న, వైస్ చైర్మన్ ఎన్టీఆర్ నగర్‌బాషా, వాలంటరీ రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ ఖాదర్ లింగ, ఆలయ కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానాకి హోమ్‌స్టే విదానం




**నంద్యాల, నవంబరు 3, ప్రభాతవార్తప్రతినిధి :** అంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగాన్నిమరింత అభివృద్ధి చేయడానాకి మరియు పర్యాటకులకు బర్జెట్ ఫ్రెండ్లీ వసతి సదుపాయలు అందించడానికి లక్ష్యంగా పెట్టుకుని హోమ్‌స్టే మరియు బెడ్అండ్ బ్రేక్‌ఫాస్ట్ విదానాలను ప్రవేషట్టిందని జిల్లా కలెక్టరు రాజకుమారిఒ తెలిపారు.జ సోమవారము పిజిఅర్‌యస్ హాల్లో కలెక్టరు మాట్లాడుతూ పర్యాటకులు హోటళ్లలో కానఉండా స్థానిక ప్రజలతో కలిసి సొంత ఇంటివాతావరణంలో వసతి పొందే అనుభూతిని పొందేలా చేయడము అలాగే తక్కువ ఖర్చుతో పరిశుబ్రమైన నాన్యమైన వసతి సదుపాయాలు అందించడమే ఈ కార్యక్రమఉద్దేశమన్నారుఈవిదానము ద్వారా స్థానిక ప్రజలకు ముఖ్యంగా గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల వారికి ఉపాది అవకాశాలు లబిస్తాయని రాష్ట్రంలోనిహెరిటేజ్ గ్రామీణ గిరిజన దేవాలయా మరియు నేచర్ టూరిజం రంగాల అభివృద్ధి కి తోడ్పాడుతుందని అమె చెప్పారు.హోమ్ స్టే లేదా బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ వసతి ఏర్పాటు చేయదలచిన యజమానుల కోసం పార్యటకశాఖ మార్గదర్శకాలు విడుదల చేసినట్లు కలెక్టరు చెప్పారు. యజమానులు తమ ఇంటిలో కనీసము ఒక గది నుండి గరిష్టంగా అరుగదుల వరకు పర్యాటలకులకు అద్దెకు ఇవ్వవచ్చని అయితే యజమాని తప్పనిసరిగా అ ప్రాంగణంలోనే నివసిస్తూ ఉండాలని చెప్పారు. పర్యాటలకులకు ఎయిర్ కండీషనింగ్ టీవి ఇంటర్నెటన పరిశుబ్రమైన వాతావరణము సురక్షిత తాగు నీరు వంటి కనీస సౌకర్యాలుతప్పనిసిరగా అందించాలన్నారు. హోమ్‌స్టేయజామానులు పర్యాటకశాఖలో లేదా పోర్టల్‌లో రిజిస్టేషన్ చేసుకోవాల్సి ఉంటుందని రిజిస్టరు అయిన వారికిపర్యాటకశాఖతరుపున రాఇయతీలు మరియు ప్రోత్సాహకాలు లబిస్తాయనిఒ వివరించారు. రిజిస్టరు అయిన యజమానులకు విద్యుయ్ వాటర్ ట్యాక్స్ ఇంటి పన్ను లు మొదలైన వాటిపై సాదారణ వినియోగదారులతరహాల్లో రాయితీలు లబిస్తాయని కలెక్టరు చెప్పారు. అసక్తి గల యజమానులు ఎపి పర్యాటక శాఖ వెబ్ సేట్‌ను సందర్శించి లేదా జిల్లా పర్యాటక కార్యాలయాన్నిఇ సంప్రదించి దరఖాస్తు పొందాలని చెప్పారు.

## ప్రజా రక్షకుడు డి.రాము సి.ఐ



**ఆత్మకూరు, నవంబర్ 3, ప్రభాతవార్త :** మొంథా భారీ తుఫాన్ వల్ల ఆత్మకూరు మండలంలోని, సిద్దాపురం చెరువు కురుకుంద భవనాశి వాగు పొంగి పొర్లడంతో రాకపోకలు నిలిచిపోయిన సమయంలో, ఎటువంటి ప్రాణ నష్టం జరగ కుండా, అంకిత భావంతో తమ ప్రాణాలను తెగించి తమ సిబ్బందితో ప్రజలకు సహాయ సహకారాలు అందించి కాపాడిన ప్రజా రక్షణ సేవకుడు ఆత్మకూరు సి.ఐ డి.రాముకు ప్రజా అభివృద్ధి సైనికుడు మున్సిపల్ కమీషనర్ రమేష్ లకు సోమవారం పట్టణంలోని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి, మెమెంటో చేతికి అందించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరు ప్రాంతంలో వరదల్లో ప్రజలకు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు ప్రస్తుతం అధికారులు మొందా తుఫానులో ఆత్మకూరు అర్బన్ సీఐ రాము మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ప్రజల కోసం అభివృద్ధి సైనికుడిగా పనిచేసే సేవలు మరువలేనివని కొనియాడారు పోలీస్ శాఖలో ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతూ ప్రజారక్షణ కోసం వరద సమయంలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించిన చరిత్ర సిఐ రాము దక్కిందని కొనియాడారు ఇద్దరు అధికారులు ఆత్మకూరు ప్రాంతానికి రావడం ఎంతో గొప్ప విషయం అని తెలియజేశారు. గిరిజన సంఘాల నాయకులు జవహర్ నాయక్, రాం బాలాజీ నాయక్, మురళీ నాయక్, శోభన్ బాబు నాయక్, రాము నాయక్, రమేష్ నాయక్, హనుమంతు నాయక్, ఈశ్వర్ నాయక్, కృష్ణయ్య, లక్ష్మనాయక్, సురేష్ నాయక్, పాల్గొన్నారు.

## బీఈడి కళాశాలల్లో రెగ్యులర్ తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి

**– పిడిఎస్‌యు, ఆర్ఎస్ఎఫ్, డిఎస్‌యు**



**కర్నూలు విద్య, నవంబరు 3, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో ఉన్న ప్రైవేట్ బిఈడి కళాశాలల వారు ఎన్‌సిటి నిబంధనలు విరుద్దంగా నడుపుతున్నారు. బిఈడి కళాశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు కార్యదర్శి రాజేష్, ఆర్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి హేమంత్, డిఎస్‌యు రాష్ట్ర కన్వీనర్ శరత్‌లు డిమాండ్ చేశారు. అనంతరం రాయలసీమ యూనివర్శిటి ముందు ధర్నాచేయడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ బిఈడి కోర్సు అనేది భవిష్యత్తు తరాల విద్యార్థులకు తీర్చిదిద్దే బాధ్యత ఉత్తమటీచర్లను తయారుచేసే కోర్సు అటువంటి ఈరోజుల్లో జిల్లాలో బిఈడి కళాశాలలు ఎక్కడ తరగతులు నిర్వహించడం లేదు. యాజమాన్యాలకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నప్పుడు కళాశాలల్లో రెగ్యులర్ తరగతులు ఎందుకు నిర్వహించడం లేదన్నారు. కొన్ని ప్రైవేట్ బిఈడి కళాశాలల యాజమాన్యం బిల్డింగ్ లేకుండా అడ్మిషన్లు చేసుకోని లాభం పొందుతున్నారు. కొన్నిచోట్ల లెక్చరర్‌లు లేకుండా కళాశాలలను నడుపుతున్నారు. తరగతులు నిర్వహించకుండా విద్యార్థుల నుండి అటెండెన్స్, రికార్డుల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏటా డిఎస్సీ అన్నందుకు కళాశాల యాజమాన్యాలు ఒక బిఈడి సీటు రూ.60 వేల నుండి లక్షరూపాయల వరకు అమ్ముకుంటున్నారు. కొన్ని కళాశాలలు అయితే ఒకే బిల్డింగ్‌లో అనేక కళాశాలలు పెట్టుకున్నారు. ఇలాంటి కళాశాలలను ప్రభుత్వం విచారణ చేసి అఫిలేషన్ రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు విజయ్, అఫ్రిద్, వెంకటేష్, రాఘవేంద్ర, బజారి, సోమశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవం



**కౌతాళం, నవంబరు03, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా టీడీపీ సీనియర్ నాయకులు ఎన్.రామకృష్ణారెడ్డి పాల్గొని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో దేశ మరియు రాష్ట్ర ప్రజలు మంచి ఆయురారోగ్యాలతో, అన్నదాతలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని మొక్కుకోవడం జరిగిందన్నారు. సింగిల్‌విండో చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు, యువ నాయకులు సతీష్‌నాయుడు, మండలాధ్యక్షులు సురేష్‌నాయుడు, సీనియర్ నాయకులు రామలింగ, సౌద్రి బసవరాజు, కురువ వీరేష్, అయ్యప్ప, పట్టణాధ్యక్షులు రాజానంద్, గిరి, కాకం రామాంజనేయులు, కృష్ణ, గొట్టయ్య, నభి, వలీ, షేక్, నాగరాజు, గురు, భీమ, ఆలయ కమిటీ పెద్దలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదోని రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసిన రైల్వే డీఎస్పీ



**ఆదోనిలీగల్, నవంబరు03, ప్రభాతవార్త;** రైల్వే డివిజన్ కేంద్రమైన గుంతకల్లుకు చెందిన రైల్వే డీఎస్పీ శ్రీనివాస ఆచారి సోమవారం ఆదోని రైల్వేస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదోని రైల్వేస్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లు రైల్వే జీఆర్‌పీ ఎస్ఐ కె.గోపాల్ తెలిపారు. దొంగతనానికి గురైన 19 సెల్‌ఫోన్‌లకు సంబందించిన బాధితులకు డీఎస్పీ ఆధ్వర్యంలో సెల్‌ఫోన్‌లను అప్పగించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిఘా కెమెరాలు ఉంచామన్నారు. రైల్వే పోలీసులు ప్రయాణికులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించరాదన్నారు. రైల్వే పోలీసులు అంకితభావం కలిగి ఉండాలని ఆకాంక్షించారు.

## పోరంబోకు స్థలాలు పక్కాగా కబ్జా..కాపాడేది ఎవరు..?



**మద్దికెర, నవంబరు 3, ప్రభాతవార్త;** పోరంబోకు స్థలాలు పక్కాగా కబ్జా అవుతన్నా కాపాడేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని, పక్కా లోకల్ అనేది స్థలాన్ని కబ్జా చేసేది, తర్వాత ఎవరు వస్తారో చూసుకుందాం అనేలా వ్యవహరిస్తూ మండలకేంద్రంలో అనేక రకాలుగా భూములు కబ్జాకు గురయ్యాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ భూములను కాపాడేందుకు అనేకదారులు ఉన్నప్పటికీ ఎవరూ కాపాడలేకపోతున్నారు. ముస్లీం శ్మశాన వాటికలో నీరు నిల్వ ఉన్నాయి. పోరంబోకు స్థలాలకు అధికారులు అనుమతి ఇవ్వడంతో శ్మశానంలో నీరు కుంటలోకి వెళ్లడానికి అనేక రకాలుగా ఇబ్బంది ఉందంటూ ముస్లీం సోదరులు సోమవారంనాడు తహసీల్దార్ గుండాలనాయక్‌కు వినతి పత్రం అందించారు.

## రీ సర్వేపై నోడల్ అధికారి తనిఖీ



**ఆళ్లగడ్డ, నవంబరు 3, ప్రభాతవార్త:** ఆళ్ల గడ్డ మండలంలోని బత్తలూరు గ్రామంలో సోమవారం రీ సర్వే నోడల్ అధికారి శ్రీనివాసరెడ్డి రీ సర్వే పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన రీసర్వే ప్రాధాన్యతను, జాయింట్ ఎల్పియంల వల్ల కలిగే నష్టాలను రీ సర్వే వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. భూ సరిహద్దులు సక్రమంగా నిర్ధారించడం, భూమి యాజమాన్య వివరాలు పారదర్శకంగా నమోదువడం వల్ల భవిష్యత్తులో వివాదాలు నివారించబడతాయని తెలిపారు. రైతులు రీసర్వే బృందాలకు సహకరించాలని ఆయన సూచించారు. సర్వే బృందాలు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించి నిర్ణితగడువులోపే రీసర్వే పనులు పూర్తిచేయాలని ఆయన తెలిపారు. ఈతనిఖీల్లో జిల్లా సర్వే అధికారి నీలకంఠప్ప, మండల భూ సర్వే అధికారి జగదీష్, రీ సర్వే డీటీ నర్సిరెడ్డి, గ్రామ సర్వేయర్లు వీఆర్ఓలు, గ్రామపెద్దలు పాల్గొనా న్నరు.

## కార్తిక దీపం.. దేదీప్యమానం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** **దశహారతులు – దర్శనఫలం:**
– **ఓంకారహారతి:** పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం.ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడుతాయి.సకల శుభాలు కలుగుతాయి. – **నాగహారతి:** ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి.సంతానం కలుగుతుంది. – **త్రిశూలహారతి:** ఈ త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహ దోషాలు నివారించబడుతాయి. – **నందిహారతి:** ఈ నందిహారతిని దర్శించడం వలన భయం, దు:ఖము ఉండవు. అనందం, ఉత్సాహం, లబిస్తాయి. – **సింహహారతి:** ఈ సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగు తాయి. మనో ధైర్యం కలుగుతుంది. – **సూర్యహారతి:** ఈ సూర్యహారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది.దీర్ఘాయుష్షు లబిస్తుంది. – **చంద్రహారతి:** ఈ చంద్రహారతి దర్శిం చడం వలన మనశుద్ది కలిగి,ఈర్ష్య, అసూయ ద్వేషాలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లబిస్తుంది. – **కుంభహారతి:** ఈ కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి.సంపదలు కలుగుతాయి. – **నక్షత్రహారతి:** ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి,చేపట్టిన పనులలో విజయం లబిస్తుంది. – **కర్పూరహారతి:** ఈ కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి.యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్దిస్తాయి.

## తక్కెడ..ఎక్కడ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మారుతున్న కాలాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం నూతనంగా ఆవిష్కారణ జరుగుతోంది..కాగా గతంలో కూరగాయలుమొదలుకుని అన్నింటిని తక్కెడలో వేసి వినియోగదారులకు అందించేవారు..వాటి స్థానంలో తూకం ద్వారా రాళ్ల రావడంతోచలా కాలంగా వ్యాపారస్తులు వాటిని వినియోగిస్తూ వచ్చారు.. తూనికలు కొలతల శాఖ అధికారులు ప్రతి సంవత్సరం వ్యాపారసంస్థల వద్ద ఉన్న తూనికల రాళ్లను పరిశీలించి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ముద్రలు వేసి అనుమతులు ఇచ్చేవారు..మారుతున్న కాలానికి వాటి స్థానంలో ఎలాక్ట్రానిక్ కాటాలు రంగ ప్రవేశం చేసాయి.. నేడు ప్రతి దుకాణంలోనూ ఎలక్ట్రానిక్‌కాటాలే దర్శనమిస్తున్నాయి.. సాంకేతిక పరిజ్ఞానాన్ని అడ్డుపెట్టుకుని వ్యాపారస్తులు కాటాలలో భారీ మోసాలకు పాల్పడుతున్నారు.తూనికల, కొలతల శాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.. నామమాత్రపు దాడులతో అక్రమ వ్యాపారులపై కేసులు బనాయించినప్పటికీ ఈ అక్రమార్కుల దోపిడికి వినియోగదారులునిత్యం బలి అవుతూనే ఉన్నారు.. అమాయకులైన వినియోగదారులు దీనిని ఎవరికి చెప్పాలో తెలియక నష్టపోతున్నారు.. కాటాలలో ఉన్న సాంకేతికతను అడ్డుపెట్టుకుని కిలోకు 100 నుండి 150 గ్రాముల వరకు తక్కువగా ఏర్పాటు చేసుకునిప్రజలను దోచుకుంటున్నారు.. కూరగాయల దుకాణాలు, పచారీ కొట్టులు, మాసం దుకాణాలలో ఈ వ్యవహారం నిత్యకృత్యం అయిపోయింది వినియోగదారులు వాపోతున్నారు.. ఇక దసరా నుండి మొదలు కొని పలు పండుల వరకు వ్యాపారులు కాటాల తేడాలతో దోచుకుంటున్నారు.. సంబందిత శాఖ అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడంతో చేసేదేమిలేక మిన్నకుండిపోతున్నారు..ఇక కోసిగిలాంటి మారుమూల ప్రాంతంలోనైతే వారపు సంతరోజైన మంగళవారం మరీ దారుణం..తూకాలన్ని రాళ్లతో తక్కెడలో కాకుండా ఎలక్ట్రానిక్ కాటాలలో వేస్తుండడంతో తీవ్రంగా నష్టపోతున్నారు..చాలాకాలంగా ఇలాంటి పరిస్థితులు చోటు చేసుకున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఏమి చేయలేని పరిస్థితిలో ప్రజలున్నారు.. విద్యాధికులైన కొంతమంది తూనికలు, కొలతల్లో ఉన్న తేడాలపై చర్యలు తీసుకోవాల్సిందిగాఅధికారులకు తెలియజేస్తున్నప్పటికీ ఎవరు కూడా స్పందించడం లేదని వాపోతున్నారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులుదుకాణాలపై దాడులు నిర్వహించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు..

## గిరిజనులు సమస్యలు తమ దృష్టికితెస్తే పరిష్కరిస్తాం



**పగిడ్యాల, నవంబరు 3,ప్రభాతవార్త :** చెంచుకాలనీ (గిరిజనులు) లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికితెస్తే పరిష్కరిస్తామనీ తహశీల్దార్ శివ రాముడు, మండల అభివృద్ధి అధికారి సుమిత్రమ్మ అన్నారు. ఐటిడిఏ శ్రీశైలం పిఓ వెంకట శివప్రసాద్ ఆదేశాలమేరకు నంద్యా జిల్లా పగిడ్యాల మండకేద్రంలోని చెంచుకాలనీలో సోమవారం ఐటిడిఏ, పిటిజి, చెంచు విటిడిఏ అధ్యక్ష, కార్యదర్శి ఎన్నికలు నిర్వహించారు. ఏకగ్రీవంగా మండ్ల సుంకన్న, కార్యదర్శిగా మండ్ల అరుణకుమారి ఎన్నుకొన్నారు.ఎండిడిఓ సుమిత్రమ్మ మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తమదృష్టికితెస్తే పరిష్కరిస్తామనీ, ఇంటిస్థలం, గృహాలులేనివారికి మంజూరు చేయిస్తామన్నారు. గతంలో రేషన్‌కార్డు కలిగిన వారికి ఒక్కరున్నా ఇద్దరున్నా అంతకన్నా ఎక్కువమంది ఉన్నాకూడాను 35కిలోల బియ్యం ఇచ్చారనీ, ఇటీవల కార్డుకు ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నారనీ చెంచుకాలనీ వాసులు అధికారుల దృష్టికి తెచ్చారు. స్పందించిన అధికారులు సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ఐ రంగారెడ్డి, విఆర్ఓ అంజలీ, చెంచుకాలనీవాసులు ఓబులేసు, గోవిందు, శ్రీనివాసులు, ఆశోక్ కుమార్, వెంకటేశ్వర్లు మహిళలు పాల్గొన్నారు.

## నారాయణ స్కూలులో క్రీడా సమ్మేళనం



**నందికొట్కూరు,నవంబరు 3,ప్రభాతవార్త:** పట్టణంలోని నారాయణ స్కూలు నందు సోమవారం నిర్వహించిన క్రీడా సమ్మేళనంలో విద్యార్థులు వివిధ క్రీడలలో పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతు క్రీడలు విద్యార్థుల జీవితంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్థాయని, క్రీడలు శారీరక, మానసిక వికాషానికి ఎంతో తోడ్పడుతాయని కావున విద్యార్థులు చదువుకు ఇచ్చే ప్రాధాన్యత క్రీడలుకు సైతం ఇవ్వాలని ఆమె విద్యార్థులకు సూచించారు. అనంతరం వారికి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం ప్రశాంత్, అకడమిక్ ఏవో రాయపురెడ్డి, డీన్ సలీం, వ్యాయామోపాధ్యాయుడు విక్రమ్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలోని సమస్యలు పరిష్కారించాలి

**పత్తికొండ,నవంబరు 3,ప్రభాతవార్త:** ఎంతో కాలంగా మోడల్ పాఠశాలలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మోడల్ స్కూల్ వద్ద మండల కార్యదర్శి శివ అధ్యక్షతన ధర్నా చేశారు. జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతు మండలంలోని మోడల్ పాఠశాలలలో విద్యార్థినీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు ఏ మాత్రం స్పందించడం లేదని, ప్రిన్సిపాల్ సెలవులలో ఉంటూ ఇన్‌చార్జ్ భాధ్యతలు కూడా ఎవరికి ఇవ్వలేదని దీంతో ఎక్కడ సమస్యలు అక్కడే తిష్టవేశాయన్నారు. కనీస వసతులు కూడా లేవని, మధ్యాహ్న భోజనం సరిగా పెట్టడంలేదని, అంతేకాక గదులకు తలుపులు కూడ లేవని ఆయన తెలిపారు. కావున వెంటనే ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మోడల్ స్కూల్ నందు ఉన్న సమస్యలను పరిష్కారించాలని లేని పక్షంలో ఆంధోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు నెద్దయ్య, ఉపేంద్రాచారి, రంగస్వామి, విక్రమ్, దస్తగిరి, బాబు, విజయ్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి స్పందన

**పగిడ్యాల, నవంబరు 3,ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి స్పందన లభిస్తుంది. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక నిర్వహిస్తున్నారు. ఈ నేథ్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రసాయనిక ఎరవుల వాడకుండ సేంద్రియ ఎరువలతో పండించిన కూరగాయలు, ఆకుకూరల స్టాల్‌ను ఒక్కొక్క యూనిట్ ప్రకృతి సిబ్బంది ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం ప్రాతకోట యూనిట్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రత్యేకంగా స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో పలురకాల ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఆరోగ్యాలను దృష్టిలోవుంచుకుని ఎక్కువ శాతం అధికారులు, సిబ్బంది ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారనీ యూనిట్ ఇన్‌చార్జ్ ఉపేంద్ర, డిజిటల్ లలిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు పి.సుభాన్, యర్రం మురళీమోహన్‌రెడ్డి, ఎపిఓ మద్దిలేటి, ఏపిఎం కళావతి, సంకిరేణిపల్లె సర్పంచ్ యర్రం ప్రభాకరెడ్డి, ఐసిఆర్‌పిలు చెన్నమ్మ, పద్మావతి, మల్లమ్మ, రాజేశ్వరి, అశ్వని విజయరాణి, పాతిమా పాల్గొన్నారు.

# మానవత్వంతో మనిషిని ప్రేమించటమే సాయి పూజ.. సాయి దైవత్వం..

– కార్తీక పౌర్ణమి మందిర 10వ వార్షికోత్సవ మహోత్సవాలు.. – సాయినాధునికి విశేష పూజలు..

**కోసిగి, నవంబరు 3, ప్రభాతవార్త :** "సంపూర్ణ మానవత్వంతో మనిషిని మనిషిగా ప్రేమించుటమే సాయి పూజ అని అదే దైవత్వం" కార్తీక మాస పౌర్ణమిని కార్తీక పౌర్ణమి పేరుతో నిర్వహించుకోవడం పూర్వం నుండి వస్తున్న ఆనవాయితీ..ఈ క్రమంలోనే ఈ నెల 5వ తేది బుధవారం కార్తికమాస శుద్ధ పౌర్ణమి సందర్భంగా కార్తీకపౌర్ణమి పర్వదినాన్ని, 10వ మందిర వార్షికోత్సవ మహోత్సలు కోసిగిలో వైభవోపేతంగా ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నట్లు సాయిబాబా దేవాలయ నిర్వహకులు సాయి ఋత్విక్ గట్టు రమేష్, సాయిసేవక్ పాండురంగలు తెలిపారు..ఈ సందర్భంగా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.. ఇందులో భాగంగా ఈ నెల 5వ తేది బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు షిరిడి సాయిబాబాకు కాకడ ఆరతి, అలాగే ఉదయం 6 గంటలకు సాయిబాబాకు సుప్రభాతం, ఉదయం 7 గంటలకు అభిషేకాలు, 8 గంటలకు ఉచిత సామూహిక సాయి సత్యవ్రతాలు, విరాట్ సాయి స్తోత్రం పఠనంతో పాటు బాబావారి నిత్య ప్రార్థన పఠనం ఉంటుందని తెలిపారు.. అలాగే ఉదయం 10 గంటలకు సాయిబాబా వారికి చంద నోత్సవంతో పాటు మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న ఆరతి, 1 గంటకు సాయిబాబా ఊరేగింపు.. కార్యక్రమ ప్రదేశం నుండి బయలుదేరి తిరిగి కార్యక్రమ ప్రదేశంనకు చేరుట.. అంతేకాక మధ్యాహ్నం 3 గంటలకు సాయిసేవక్ పాండురంగ తో గురుదేవులు శ్రీ అమ్ముల సాంబ శివరావు రచించిన షిరిడి సాయి తత్వబోధామృతం పుస్తకం నుండి సత్సంగ ప్రసంగం, అనంతరం సాయిబాబా భజన పాటలు, బాబా దీక్ష తీసుకున్న వారి నుండి సత్సంగ ప్రసంగములు, సాయంత్రం 6 గంటలకు ధూప్ ఆరతి సేవ జరుతున్నట్లు పేర్కొన్నారు.. కావున బాబా భక్తులు ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొని బాబా ఆశీస్సులు పొందాలని కోరారు..



## గీత కార్మికుల నుండి మద్యం దుకాణాలకు ధరఖాస్తులు ఆహ్వానం



**పగిడ్యాల, నవంబరు 3,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని గీతకార్మికుల నుండి మద్యం దుకాణాలకు కోసం ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు నందికొట్కూరు ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు నాయక్ తెలిపారు. సోమవారం ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు నాయక్ మాట్లాడుతూ గౌడ కులస్తులు మాత్రమే ధరఖాస్తులు చేసుకోవడానికి అర్హులన్నారు. ఒక్కో ధరఖాస్తు చేసుకోవడానికి రూ. 2,00000లు నాన్ -రిఫండుబుల్ ఫీజును డీడీ రూపంలో సమర్పించవలసివుందన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లోనూ సమర్పించవచ్చునీ ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు నాయక్ తెలిపారు.

## రాయలసీమ రేంజ్ డీఐజీని కలిసిన వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్



**దేవనకొడ, నవంబరు03, ప్రభాతవార్త;** రాయలసీమ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్‌ను సోమవారం వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ప్రజలకు న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు గుండ్లకొండ విద్యార్థి ఎంపిక

– విద్యార్థిని అభినందించిన హెచ్ఎం హృదయరాజు

**దేవనకొండ, నవంబరు 3, ప్రభాతవార్త;**

మండలంలోని గుండ్లకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి బి.కరెన్‌షా సెటిల్ బాయడ్మింటన్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం హృదయరాజు, పీడీ మద్దిలేటి తెలిపారు. సోమవారం స్థానిక పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భువనేశ్వరి, శ్రీదేవి, గ్రామపెద్దలు విద్యార్థి కరెన్‌షాను అభినందించారు.

## దుర్గా భోగేశ్వరం నూతన ఈవోగా బి.చంద్రుడు

– ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా – ఈవో బి.చంద్రుడు



**గడివేముల, నవంబర్ 3, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపానగల శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయ నూతన ఈవోగా బి.చంద్రుడు నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు.

## గని నుంచి ఆత్మకూరుకు బస్సు సౌకర్యం

– పూజ చేసి బస్సును ప్రారంభించిన టీడీపీ నాయకులు మురళీమోహన్‌రెడ్డి, గని హర్షవర్ధన్



**గడివేముల, నవంబర్ 3, ప్రభాతవార్త;**

గడివేముల మండలంలోని గని గ్రామం నుంచి ఆత్మకూరుకు బస్సుసర్వీసును పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సహకారంతో మంచాలకట్ట టీడీపీ నాయకులు మురళిమోహన్‌రెడ్డి, గని గ్రామ నాయకుల చొరవతో బస్సు సౌకర్యం కల్పించారు. సోమవారంనాడు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామ నాయకులు మురళీమోహన్‌రెడ్డి, హర్షవర్ధన్ ఆధ్వర్యంలో బస్సుకు పూజ చేసి ప్రారంభిరచారు. వారు మాట్లాడుతూ ప్రయాణికుల ప్రయాణం సజావుగా జరగాలని, గ్రామ ప్రజల సౌకర్యార్థం ఈ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, గని గ్రామ ఐటీడీపీ అధ్యక్షుడు విజయ్ పాల్గొన్నారు.

## ఆంధ్ర రైతులకు సాగునీటిని అందించాలి

**హొళగుంద, నవంబరు 3, ప్రభాతవార్త;**



ఆంధ్ర రైతులకు సాగునీటిని అందించాలని మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ్, బళ్లారి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు పురుషోత్తంగౌడ అన్నారు. సోమవారం వారు హొళగుందలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి జలాశయం తుంగభద్ర జలాశయం నుంచి విడుదలవుతున్న దిగువ కాలువకు సంబంధించి సాగునీటి విడుదలపై ఆంధ్ర రైతుల కోసం జిల్లా అధికారులు నీటిని అడగలేదని అనడం బాధాకరమన్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన మంత్రి శివరాజ్‌కుమార్ తంగడి ఆంధ్ర రైతులు సాగుకు నీరు అడగలేదని తెలియజేస్తూ నీటి విడుదలపై రైతులను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. రబీ పంటకు సాగునీరు అందించడానికి ఈనెల 7న తుంగభద్ర బోర్డు అధికారుల సమావేశం ఏర్పాటు చేసునే అవకాశం ఉండడంతో ఇటు కర్నూలు జిల్లా అధికారులు ఇరిగేషన్ అధికారులతో సమావేశమై దిగువ కాలువకు సంబంధించి జిల్లా పశ్చిమ ప్రాంతానికి ప్రధాన దిక్కుగా ఉన్నటువంటి ఎల్ఎల్‌సీ నీటివాటాపై సరైన నిర్ణయాన్ని తీసుకుంటారన్నారు. ఇప్పటికే ఆదోని డివిజన్ కేంద్రంలో ఇరిగేషన్ ఈఈ ఆధ్వర్యంలో జరిగిన ప్రాజెక్టు కమిటీ సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు.

## మహానందిలో పొటెత్తిన భక్తులు

**మహానంది, నవంబరు 3, ప్రభాతవార్తః**



మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు అధిక సంఖ్యలో పొటెత్తారు. కార్తీకమాసం రెండవ సోమవారం కావడంతో వివిధ జిల్లాల నుండి భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు. భక్తుల రద్దిని దృష్టిలో వుంచుకొని దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధులు తెల్లవారుజాము నుండే ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కోనేరులో పున్నస్నానాలు అచరించిన తరువాత ప్రత్యేక క్యూలైన్ ద్వారా భక్తులు ఆలయంలోకి ప్రవేశించి శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లను దర్శించుకున్నారు. భక్తుల కోసం వినాయకనంది ఆలయం ఎదురుగా ఉప ప్రధాన అర్చకులు కొమ్మొద్ది శంకరయ్య, కొమ్మొద్ది సుబ్బయ్యశర్మలు భక్తుల కోసం ఉచితంగా పాలను అందజేశారు. అలాగే భక్తుల కోసం నిరంతరాయంగా దేవస్థానం వారు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే సామూహిక అభిషేకాలు, కార్తీకనోములు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సూపరింటెండెంట్‌లు శశిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య, జగదీశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పర్యవేక్షించారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన రైల్వే డీఎస్పీ

– గుంతకల్లు రైలే ్వ డీఎస్పీ పి.శ్రీనివాస ఆచారి

**మంత్రాలయం, నవంబరు 3, ప్రభాతవార్త;**



మండల పరిధిలోని తుంగభద్ర రైలే ్వస్టేషన్‌ను గుంతకల్లు రైలే ్వ డీఎస్పీ పి.శ్రీనివాస ఆచారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్‌పీఎఫ్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులపై ఆరా తీశారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలన చేశారు. రికార్డులను పరిశీలించారు. రైలే ్వ పోలీస్ సిబ్బంది ప్రజలకు, ప్రయాణికులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ అజయ్‌కుమార్, ఎస్ఐ గోపాల్, హెడ్ కానిస్టేబుల్ శివరాం, రైలే ్వ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ నీలం రామచంద్రయ్య స్మారకసభను విజయవంతం చేయండి

**వెల్దుర్తి, నవంబర్ 3, ప్రభాతవార్త :**

కర్నూలు నగరంలోని సి క్యాంపు డ్రైవర్ అసోసియేషన్ కార్యాలయంలో ఈనెల6న విప్లవవీరుడు కామ్రేడ్ నీలం రామచంద్రయ్య స్మారకసభను విజయవంతం చేయండని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ నాయకులు రంగనాయకులు అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో స్మారకసభకు సంబంధించిన గోడపత్రికను మండల నాయకులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఐఫ్టియు కార్యదర్శి చంటి,రైతులు పెద్దమద్దిలేటి,బి.రంగముని,వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

**గోనెగండ్ల, నవంబరు 3,ప్రభాతవార్త :**



కార్తీక మాసం సోమవారంను పురస్కరించుకోని ఈశ్వరదేవాలయాలు శివనామస్మరణతో శివాలయాలు మారుమోతాయి. తెల్లవారుజామున నుంచి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి, మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని గాజులదిన్నె, కులుమాల,అలువాల,హెచ్ కైరవాడి, పెద్దనేలటూరు, చిన్ననేలటూరు, వేముగోడు, గంజహళ్లి, బైలుప్పల, అగ్రహారం,గ్రామాల్లో సోమవారం సందర్భంగా భక్తులు వేడుకలను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఈశ్వర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రమైన గోనెగండ్ల లోని నీలకంతేశ్వరదేవాలయంలో వీరశైవమఠం ఫీఠాధిపతి శివయ్యస్వామి మహా రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు.

## అదికారము లేనప్పుడు అరాచకాలకు తట్టుకుని వారే నిజమైన టిడిపి కార్యకర్తలు

**కోవెలకుంట్ల, నవంబరు 3, ప్రభాతవార్త :**



పార్టి అదికారములో లేనప్పుడు నాటి ప్రభుత్వం అరాచకాలుకు ఎదురోడ్డి నిలిచిన వారే నిజమైన తెలుగు దేశం కార్యకర్తని రాష్ట్రరోడ్డు భవనాలు,పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. సోమవారము మండల కేంద్రమైన సంజామలలో తెలుగు దేశం కార్యకర్త విసృత స్థాయి సమవేషము పార్టి కార్యాయలంలో నిర్వహించారు. ఈసందర్భముగా అక్కడున్న కార్యకర్తలు మంత్రికి ఘన స్వాగతము పలికారు.అనంతరము మంత్రి వారిని పేరు పేరున పలుకరించారు.ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ మన పార్టి విపక్షంలో ఉన్న ఉండగా కష్టపడి పని చేసిన ప్రతి నాయకుడు కారకర్తకు తగిన గుర్తింపు లబిస్తుందన్నారు. పారికోసం సుదీర్గకాలం పాటె ఎపిగా సహనముతో పని చేపే వారికి పార్టి ఎల్లప్పుడు అండగ ఖనిలబడి పెద్ద పీఠ వేస్తుందని చెప్పారు. ప్రతిపక్షంలో ఉండగా వైసిపి అరాచకాలకు ఎదురొడ్డి నలిచి క్షేత్ర స్థాయిలో పని చేసిన కర్యకర్తనే నేడు తెలుగు దేశంపార్టికి నిజమైన కర్యకర్తలని మంత్రి చెప్పారు. ఒక్కో సారి పార్టిలో తగిన గుర్తింపు లబించడములో కొంత జాప్యముజరుగవచ్చు కాని ఎవ్వరూ నిరుత్సాహపడవద్దని కోరారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అబివృద్ది పలాలు ప్రజలోకి తీసుకుని వెల్లాల్సిన బాద్యత పార్టి నేతులైన మీమీద ఉందని చెప్పారు. కూటమిలో విబేదాలు ప్రతిపక్షానికి అయుదముగా మారకుండా చూసుకోవాల్సిన బాద్యత కూడా మీ అందరిపైన ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో నేతలమద్య అబిప్రాయ బేదాలు ఉన్నప్పటికి అందరూ కలిసి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టి అభ్యర్థుల విజాయానికి అందరూ కలిసి మెలసి కృసి చేయాలని కోరారు. కూటిమి పొత్తు దర్మం మేరకు బిజేపి జనసేన నేతలను కలుపుని ముందుకు సాగాల్సిన బాద్యత తెలుగు దేశం పార్టి కార్యకర్తలపై ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బనగానపల్లె నియోజక వర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో తెలుగు దేశం పారిన జెండా రేప రెపలాడాలని కోరారు.

## తెలుగుగంగ కాల్వను పరిశీలించిన టిజీపీ చైర్మన్ సంజీవకుమార్‌రెడ్డి



**రుద్రవరం, నవంబరు 3, ప్రభాతవార్తః** మండల పరిధిలోని తెలుగుగంగ ప్రధాన కాల్వను సోమవారం టీజీపీ చైర్మన్ సంజీవరెడ్డి గంగ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతుల కోరిక మేరకు తెలుగంగ ప్రధాన కాల్వ అక్కడక్కడ కోతలకు గురై గోడలు, పడిపోతునా ్నయని రైతులు తెలపడంతో గంగ ప్రధాన కాల్వను గంగ అధికారులతో కలిసి కోతలకు గురైన ప్రదేశాలను పరిశీలించి వాటి కొలతలను సేకరించి ప్రభుత్వానికి పూర్తి నివేదికలు పంపుతామన్నారు. అనంతరం ప్రభుత్వం నుంచి అదేశాలు వచ్చిన వెంటనే పనులు చేపట్టి రైతులకు ఇబ్బందిలేకుండా సాగునీరు, తాగునీరు సకాలంలో అందిస్తామని ఆయన తెలిపారు. ఈయన వెంట డిఈ ఓబుల్‌రెడ్డి, ఏఈ రమేష్, గంగ సిబ్బంది ఉన్నారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు 3, ప్రభాతవార్త :**



లోక కల్యాణం కొసం దేవస్థానం త్రయోధశిని పురస్కరించుకోని సోమవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థాన సేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయం సంధ్యా సమయంలో ఈ విశేషపూజలు నిర్విహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## టిడిపి కార్యకర్త సురేష్ అనారోగ్యంతో మృతి

– నివాళ్లు అర్పించి, ఆర్థికసాయం అందించిన మాజీ సర్పంచ్ టి రామసుబ్బమ్మ



**పాములపాడ, నవంబరు 3, ప్రభాతవార్తః** పాములపాడు మండలం వేంపెంట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త నెత్తికొప్పుల సురేష్ (40) అనారోగ్యంతో మృతిచెందాడు. సురేష్ మృతిపట్ల మాజీ సర్పంచ్ టేకూరి రామ సుబ్బమ్మ, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షులు టేకూరి నాగేశ్వర్‌రావు నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. రామ సుబ్బమ్మ కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. సురేష్ మృతి బాధకరమని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బి సత్యరాజు, బూత్ కన్వీనర్ బి వినయ్, సుబ్బరావు, రత్నాకర్, జీవన్న, సురేష్, స్వాములు, జనసేన సంపత్, సామేలు, శ్రీను, ప్రవీణ్ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించండి

**క్రిష్ణగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త :**



సి.సి రోడ్లు ప్రారంబోత్సవాలకు విచ్చేసినటువంటి పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్‌కు నూతనంగా ఏర్పడిన తమ పంచాయితికి అభివృద్ధికి నిధులు కేటాయి ంచాలని గ్రామ సర్పంచు రవిమెహాన్ ఎమ్మేల్యేకు వినతి పత్రం సమర్పించారు.యస్.సి కాలనీలో సి.సి రోడ్లు,లింగనేని దొడ్డికి గ్రామం వరకు బి.టి రోడ్డు,త్రాగునీరు ,హంద్రినీవా నీటిని జలమండలి అధికారులతో మాట్లాడి నీటి అవసరాలను తీర్చాలని వినతిపత్రంలో పెర్కోన్నారు.దీ నికి ఎమ్మేల్యే స్పందించి త్వరలోనే వీటిని పరిష్కరిస్తామని హామీ నిచ్చారు.

## నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి




**ఆస్పరి, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద లక్ష్మన్న అధ్యక్షతన నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో అత్యధికంగా వెనుకబడిన జిల్లా ఏదైనా ఉందంటే అది కర్నూలు జిల్లానే కర్నూలు జిల్లా అభివృద్ధికి ఈ కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడం చాలా సిగ్గుచేటన్నారు. అందు వలన వెనుకబడిన కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి 20 వేల కోట్లు నిధులు విడుదల చేయాలన్నారు. గుండ్రువుల, ఆర్‌డిఎస్ కుడి కాలువ ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించాలని అలాగే జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి స్తానికులకు 75 శాతం ఉద్యోగాలు కల్పించే విధంగా జీవో తేవాలని, మరియు ఆలూరులో జింకల పార్కును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు దస్తగిరి, సురేష్, శేఖర్, చందు, రామచంద్ర, నాగరాజు, వంశీ, శ్రీను, ప్రకాష్, జగన్ పాల్గొన్నారు.

## పత్తి అమ్మకానికి రిజిస్ట్రేషన్ తప్పని సరి

**పత్తికొండ,నవంబరు 3,ప్రభాతవార్త:**

కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ) కొనుగోలు కేంద్రంలో పత్తి అమ్మకానికి రిజిస్ట్రేషన్ తప్పని సరిగా ఉండాలని మండల ఏవో ఏ.వెంకటరాముడు తెలిపారు. సోమవారం మండల పరిదిలోని చిన్నహుల్తి, హోసూరు, జూటూరు, దూదెకొండ, గ్రామాలలో పత్తి పంట సాగుచేసిన రైతుల కొనుగోలు కొరకై రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. పత్తి పంటను సాగు చేసిన రైతులు ప్రభుత్వం ఏర్పరిచిన సిసిఐ కొనుగోలు సెంటర్లలో పత్తి అమ్మకాల కొరకు మండలంలోని అన్ని గ్రామాలలలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో సిఎం యాప్‌లో కొనుగోలు కొరకై నమోదు తప్పని సరిగా చేసుకోవాలని దీని వలన కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ప్రైవేశ పెట్టిన కపాస్ కిసాన్ యాప్ యొక్క వివరాలు పిచ్చింగ్ అవుతూ కొరుగోలు సెంటర్లో మీరు ఒట సాగు చేసి పంట యొక్క వివరాలు సిఎం యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన కొను సిసిఐ ప్రవేశ పెట్టిన కపాస్ కిషన్ యాప్‌లో మీ యొక్క వివరాలు కనిపిస్తాయని ఆయన తెలిపారు, దీని ప్రకారంగా పంట సాగు చేసిన రైతు వివరాల ఆధారంగా పత్తి కొనుగోలు చేస్తారని ఆయన తెలిపారు. పత్తి కోతలు చేసినప్పుడు పపత్తి నాణ్యత ఉండేటట్లు చూచుకోవాలని వివిధ కోతల వారిగా తీసినటువంటి పత్తి నాణ్యత పరిమాణాల ప్రకారం వేరు చేసుకోవడం వలన కనీస మద్దతు ధర మంచి ధర పొందుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రియాజ్, శ్రీనాథ్, రైతు సేవ కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి మరుగుదొడ్డి

**నందికొట్కూరు,నవంబరు 3,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కార్యక్రమం క్రింద నిరుపేద కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు మరుగుదొడ్డి కట్టుకునేందుకు సొంత స్థలం ఉన్న అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం నుండి రూ,15 వేలు ఆర్థిక సమాయం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా పట్టణ పరిసరాలలో పరిశుభ్రతను కాపాడటం ఓపెన్ డెఫికేషన్‌ను పూర్తిగా నిర్మూలించటమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అర్హులైన వారు తమ ప్రాంత వార్డు సచివాలయ కార్యదర్శి లేదా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చున్నారు. అర్హుత కలిగిన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరిశుభ్రమైన నందికొట్కూరు నిర్మాణంలో భాగస్వామలు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ చాంద్‌బాష, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యురాలు మాలతి విస్తృత పర్యటన

**పత్తికొండ, నవంబరు 3, ప్రభాతవార్త :**



జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యురాలు గోదిపల్లి మాలతి సోమవారం మండల పరిధిలో విస్తృత పర్యటన చేశారు. ఈ సంధర్భంగా కస్తూరిబా బాలికల నివాస పాఠశాల మరియు గురుకుల పాఠశాలను సంధర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యత, వసతి సదుపాయాలు, పాఠ్యపుస్తకాలు,సిబ్బది లభ్యత, పరిశుభ్రత అంశాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కారించేందుకు తగిన సలమాలు సూచనలు చేశారు. అనంతరం ఆర్డీవో, రెవిన్యూ, ఎంపిడివో కార్యాలయాలను సంధర్శించి అధికారులతో సమావేశం అయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ వర్గాలకు సంభంధించిన పథకాలు అమలు పరిస్థితిని సమీక్షించారు.

## రీ సర్వేను పరిశీలించిన డిప్యూటి డైరెక్టర్

**పాములపాడు, నవబంబరు 3 ,ప్రభాతవార్తః**

మండలలోని వేంపెంట గ్రామంలో నిర్వహిస్తున ్న రీ సర్వేలో డిప్యూటి డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ సర్వే నిర్వహించే ముందు రెండురోజుల ముందుగానే రైతులకు నోటీసులు ఇవ్వడం జరుగుగుతుందని అదేవిధంగా జాయింట్ ఎల్‌పిఎంలను రైతుల సమ్మత్తితో విభజించడం జరుగుతుందన్నారు. రీసర్వేను గడువులోపు పూర్తిచేయాలని సర్వేర్లను అదేశించారు. ఈకార్యక్రమంలో డిఐఎస్ ఉమాపతి, రీసర్వే డిప్యూటి తహశీల్దార్ సుప్రియ, మండల సర్వేర్లు భాస్కర్, కరిముల్లా, విఆర్వో మాబాషాలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం

**కొలిమిగుండ్ల, నవంబరు 3, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఉమ్మాయిపల్లి తాండలో ఉపాధ్యాయుగా పనిచేస్తున్న రామయ్య బదిలీపై వెళ్తున్న సందర ్బంగా గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు రామయ్యకు సన్మానం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంఈవో అబ్దుల్ కలాం, గ్రామ సర్పంచ్ ఆదినారాయణరెడ్డి, విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ జయ నాయక్ ఈకార్యక్రమంలో పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. ఈసందర ్బంగా ఎంఈవో అబ్దుల్ కలాం మాట్లాడుతూ జిల్లాలో మారుమూల ప్రాంతమైన ఉమ్మాయిపల్లి తాండ స్కూల్‌ను రామయ్య కష్టపడి పాఠశాల పరిశుభ్రతలో, చదువులో ఎలాంటి లోపాలు లేకుండా జిల్లాలోనే స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆ పాఠశాలకు అవార్డు వచ్చినందుకు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు రామయ్యకు అభినందనలు తెలిపారు. మరియు లైన్‌ఇన్‌స్పెక్టర్ జయనాయక్ మాట్లాడుతూ మా గ్రామంలో 8సంవత ్సరాల నుండి పాఠశాలలో పనిచేస్తు మా తాండ ప్రజల అభిమానం చురగొన్నారన్నారు. ఈపాఠశాలలో చదివి విద్యార్థులు త్రిబుల్ ఐటి తదితర ఉన్నత పాఠశాలలకు వెళ్లినట్లు, ఇటువంటి ఉపాధ్యాయుడు తమను విడిచి వెళ్తుంటే బాధకరమని ఉద్యోగ రీత్యా ప్రతివ్యక్తికి బదిలీలు సర్వసాధారణం అని బదిలీ అయిన చోట కూడ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని ఆయన సేవలను కొనియాడుతూ ఈసందర ్బంగా ఆయనకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో రామయ్యస్థానంలో ఉన్న ఉపాధా ్యయులు ఖాదర్‌బాషా, సిఆర్పీ రాజేష్, కాంతారావు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని రామయ్యకు వీడ్కోలు పలికారు.

# ఎయిడ్స్ రహిత జిల్లా కోసం కృషి చేద్దాం

**కర్నూలు హాస్పిటల్ నవంబర్ 3 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖా లోని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సమస్థ ద్వారా కర్నూలు జిల్లాకు చేరుకున్న నూతన మొబైల్ ఐ. సి .టి .సి వాహనాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎయిడ్స్ నియంత్రణ నివారణా విభాగం, ఆధ్వర్యంలో ఈ రోజు కర్నూలు కలెక్టోరేట్ నందు జిల్లా సర్వోన్నత అధికారి డాక్టర్.ఏ. సిరి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారూ. ఈ సందర్భంగా జిల్లా సర్వోన్నత అధికారి మాట్లాడుతూ జిల్లాలో హైరిస్క్ ప్రాంతాలకు వేళ్ళి పరీక్షలు చేసేలా ప్రణాళికా తయారు చేయలని సంబందిత అధికారాలకు సూచించారు. అలాగే ప్రతిఒక్కరూ వారి యొక్క హేచ్.ఐ.వి పరిస్థితిని తేలుసుకోవాలని, ఏదైనా సమస్య ఉన్నవారు జీవిత కాలము మందులు వాడాలని, క్రమము తప్పకుండా అన్ని రకాల రక్త పరీక్షలు చేయించుకోవాలని, సమష్ఠి క్రుషితో ఎయిడ్స్ రహిత కర్నూలు జిల్లాగా మారుద్దామని చేప్పినారు. అలాగే ఇంచార్జ్ జిల్లా వైద్యా ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ ఎల్ .భాస్కర్ మాట్లాడుతూ ఈ మోబైల్ వాహనముద్వారా జిల్లాలో ప్రణాళికా ప్రకారము హేచ్.ఐ.వి, ఎయిడ్స్ మరియు సుఖ వ్యాదులు పై అవగాహన కలిపించడము, కౌన్సిలింగ్ పరీక్షలు చేయడము, సమస్య ఉన్నవారికి ఏ.ఆర్. టి. కేంద్రానికి అనుసంధానము చేయడము ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యా క్రమములో జిల్లా రేవేన్యూ అధికారి వేంకట నారాయణమ్మ, ఆసుపత్రుల సమన్వయం అధికారి డాక్టర్. యస్. జఫరుల్లా, జిల్లా మలేరియా అధికారి ఏ.నూకరాజు ఎ. పి సాక్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ అలీ హైదర్,



క్లస్టర్ పి.ఓ. రాజ్యలక్ష్మీ, గణాంక అధికారి దేవి శంకర్ గౌడ, లేప్రసి అధికారులు, స్వచంద సమస్థల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు

# దరఖాస్తులు నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించండి

**నంద్యాల, నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి :** ప్రజా సమస్యల పరిస్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాన్యతతో నిర్ణిత కాలవ్యవదిలో ప్రజలు సంతృప్తి చెందే రీతిలో పరిస్కరించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. అర్జిదారులు సమర్పించిన ప్రతి అర్జినీ క్షుణంటగా చదివి నాన్యతతో నిర్ణిత కాలవ్యవదిలో పరిస్కరించాలని అదేశించారు. మొంథాతుపాన్ కారణంగా పంటలు మట్టిమిద్దెలు మౌళిక వసతులకు జరిగిని నష్టాలపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. తఫాన్ ప్రబావము కారఫంగా పలు మండలాల్లోపంటలకు గణనీయమైన నష్టం సంభవించిందని ఇప్పటి వరకు అందించిన నష్టనివేదికలను పరిశీలించి



ఇంకా పెండింగులో ఉన్న గ్రామాల పంట నివేదికలను వెంటనే సిద్దం చేసి జిల్లా కార్యాలయాలనికి సమర్పించాలని వ్యవసాయ అదికారులు ఉద్యావన శాఖ అదికారులను అదేశించారు. పంట పొలాలను గుత్తకు తీసుకున్న పంటలు పండించే కౌలు రైతులకు కూడా నష్టపరిహారముఅందే విదముగా నివేదికలు సిద్దం చేయాలనిసంబందిత అదికారులను అదేశించారు. పంట నష్టం అంచనాలుపూర్తియన వెంటేనే రాష్ట్రం ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపే విదముగా చర్యలు తీసుకోవాలనిఅదేశించారు. తుపానన స్రపబావముతో పూరిత్గ లేదా పాక్షికంగా దెబ్బతిన్న మట్టి మిద్దెలలో నివాసముంటున్న కుటుంబాలవివరాలు ప్రి సచివాలయం వారీగా బాదితుల అదారుకార్డు బ్యాంక్ ఖాతా నంబరు మరియు సంబందిత వివరాలను నిర్ణిత ప్రోపార్మాంలో పొందుపరచి సమర్పించాలని సంబందిత అర్దిఓలు తహావీలుదారులకు కలెక్టరు అదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో 266 మంది అర్జిలు సమర్పించారని చెప్పారు.

# పవిత్ర కార్తీక స్నానాలపై.. అప్రమత్తంగా ఉండాలి: సిఐ

**కోసిగి, నవంబరు 3, ప్రభాతవార్త**



కార్తీక మాసంలో పవిత్ర గంగా జలంతో స్నానాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని కోసిగి సిఐ మంజునాథ్ ప్రజలను కోరారు.. మంగళవారం సిఐ మంజునాథ్ కార్తీక స్నానాలపై హెచ్చరికలు జారీ చేసారు..భక్తులు, ప్రజలు అందరూ కార్తీక మాసం సందర్బంగా ప్రజలు తుంగభద్ర నదికి గానీ లేదా అందుబాటులో ఉండే వంకలు, వాగులు, నీరు నిల్వ ఉండే ప్రాంతాలకు వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. ముఖ్యంగా స్నానానికి వెళ్తున్నప్పుడు అక్కడ ఉన్న నీటి ప్రవాహం, అలాగే లోతు విషయంలో ముందుస్తుగా జాగ్రత్త వహించి తగు అప్రమత్తంగా మెలగాల న్నారు.. నిర్లక్ష్యంగా చేసే చిన్న పొరపాటు వల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదముందన్నారు..కావున ప్రజలు నీటి ప్రవాహాల వద్దకు వెళ్లి కార్తీక స్నానం చేయాలనుకున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ మంజునాథ్ కోరారు..

# భారత్ పెట్రోలియంలో.. నీళ్లు కలిసిన మాట నిజమే ..!

**: అధికారుల ఆదేశాలు వచ్చేంతవరకు పెట్రోలు అమ్మకాలు జరపరాదు**

**: ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధిక**



**ఆత్మకూరు నవంబర్ 3 ప్రభాతవార్త :** భారత్ పెట్రోలియం వ్యాపారంలో వాహనదారులను మోసం చేశారంటూ ఆత్మకూరు పట్టణంలో కొత్త బస్టాండు సమీపంలో ఉన్న భారత్ పెట్రోలియం లో నీళ్ల పెట్రోలు అమ్మకాలు జరిపి వాహనాదారులను మోసం చేస్తున్నారు అనే విషయాన్ని అధికారులు వెంటనే చర్యలు తీసుకునే విధంగా సోమవారం సోమవారం ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధిక ఆధ్వర్యంలో పెట్రోలు బంకును పరిశీలన చేశారు భారీ వర్షాలతో అధిక వరదలు రావడం వల్ల పట్టణంలో భారత్ పెట్రోలియం బంకులో 1987 సంవత్సరంలో ఏర్పాటు చేసిన ట్యాంకు తుప్పు పట్టిపోవడంతో వరదపు నీరు ట్యాంక్ లోకి చేరి పెట్రోల్ కలుషితమైందని భారత్ పెట్రోలియం కడప ఇంజనీర్ నిపుణులు తెలియజేయడం జరిగిందని వివరించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆత్మకూరు తాసిల్దారు రత్న రాధిక మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ఆత్మకూరు పట్టణంలో నీళ్ల పెట్రోలు విక్రయాలు జరిపి వాహనదారులను మోసం చేస్తున్నారన్న విషయంపై ఉన్నతాధికారుల ఆదేశాలతో పెట్రోల్ బంకును పరిశీలన చేసేందుకు అధికారుల బృందం భారత్ పెట్రోలియం బంకును పరిశీలన చేయడం జరిగిందని అన్నారు ఈ పరిశీలనలో పాత పెట్రోల్ ట్యాంకు. పెట్రోలియం పాత పైపులైన్లు ఉండడంతో నీరు కలిసితమైన మాట నిజమేనని వివరించారు ఉన్నతాధికారులు ఆదేశాలు వచ్చేంతవరకు వాహనదారులకు పెట్రోలు అమ్మకాలు జరపరాదని ఆదేశాలు ఇచ్చినట్లు తెలియజేశారు వీరి వెంట ఆత్మకూరు డిప్యూటీ తాసిల్దార్ ఆర్ఐ ఆంజనేయులు రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అత్యంత వైభవంగా శ్రీబాల ఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ట

**నందికొట్కూరు,నవంబరు 3,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మిడుతూరు(చెరుకుచెర్ల బాట) సమీపం లో దాదాపు రూ. 80 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీబాల ఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్స వం అత్యంత వైభంగా జరిగింది. ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 10.30కి స్వామి వారి యంత్ర ప్రతిష్ట కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్చర ణలతో విగ్రహా ప్రతిష్ట అశేష భక్తజనులు భక్త పరవశంతో జై శ్రీరామ్, జై హనుమా అని నినాధాలు చేస్తుండగా విగ్రహా ప్రతిష్ట, ధ్వజస్థంభ సోమవారం నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు మల్లికార్జున శర్మ, ఆలయ కమిటీ నిర్వాహాకులు బజారు యాదవ్, ఆరుద్ర, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంతో.. ఆర్థికాభివృద్ధి

**: రెండు, మూడు రకాల పంటలు సాగు చేయాలి..**

**: పాడి పశువుల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు.. జిల్లా కలెక్టర్ సిరి**



**కర్నూలు, నవంబర్ 03, ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి, ప్రజారోగ్య రక్షణ, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. సోమవారం ఏ క్యాంప్‌లోని ఉద్యానవన భవనంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ట్రైనీ ఇంటర్నల్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లకు ఐదు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాను కూడా సేంద్రియ వ్యవసాయానికి ప్రత్యేకంగా ఆసక్తి చూపుతానని, పదవీ విరమణ అనంతరం వ్యవసాయం చేయాలనే సంకల్పం ఉందన్నారు. వైజాగ్‌లో జాయింట్ కలెక్టర్‌గా ఉన్న సమయంలో అరకు, పాడేరు ప్రాంతాల్లో సహజ వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించినట్లు గుర్తుచేశారు. సహజ పద్ధతుల్లో పండించిన పంటలు ఎక్కువకాలం నాణ్యతతో నిలవడమే కాక, రైతులకు స్థిరమైన ఆదాయం అందిస్తాయని వివరించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం నేల సారాన్ని తగ్గిస్తుందని, సహజ పద్ధతులు భూమి ఆరోగ్యాన్ని కాపాడుతాయని చెప్పారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా రెండు, మూడు రకాల పంటలు సాగు చేస్తే నష్టాలు తగ్గుతాయని సూచించారు. పాడి పశువులను పెంచుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని, పశుపోషణకు ప్రభుత్వం రుణాలు కూడా అందిస్తున్నదని వివరించారు. ఉల్లి పంటపై మాట్లాడుతూ, గతంలో ధరలు అధికంగా రావడంతో రైతులు ఈసారి విస్తారంగా సాగు చేశారని, అయితే రైజ్డ్ బెడ్స్ పద్ధతిలో సాగు చేయకపోవడం వలన వర్షాల కారణంగా నష్టాలు ఎదురైనట్లు చెప్పారు. భవిష్యత్తులో ఈ పద్ధతిని అనుసరించి పంటను రక్షించుకోవాలని రైతులకు సూచించారు. రైతులు "పొలం పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా వ్యవసాయ అధికారుల సూచనలు శ్రద్ధగా విని అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఇన్‌చార్జి ఉద్యాన శాఖ అధికారి మదన్ మోహన్ గౌడ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, ఏపీసీఎన్ఎఫ్ డిపిఎమ్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

# టి.డి.పితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే కె.యిశ్యాంకుమార్

**క్రిష్ణగిరి,నవంబర్3,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ అన్నారు.సోమవారం రోజు క్రిష్ణగిరి మండలంలో పెద్దొడ్డి,ఆలంకొండ,బోయ బొంతిరాళ్ల,కటారుకొండ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్స వం చేశారు.నూతన పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టి అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమ ంత్రి చంద్రబాబునాయుడు పల్లెపండుగ కార్యక్రమంను చేపట్టి గ్రామాల్లో సి.సి రోడ్ల నిర్మాణాల కు చేపట్టామన్నారు.గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రహదారుల నిర్మాణాలకు చేపట్టామన్నారు.దీని వలన ప్రజల జీవన ప్రమాణాలు మెరు గుపడతాయన్నారు. పల్లెసీమలు అభివృద్ధి చెందిననాడే దేశం అభివృద్ధి చెందినట్లు అన్నారు హంద్రినీవా సుజల స్రవంతి కాలువ ద్వార రైతుల కళ్లలో ఆనందం చూస్తున్నామ న్నారు. నీరు పుష్కలంగా ఉండే రైతులు పంటలు పండిస్తారు.దీనివలన ప్రజలకు దేశానికి కరువు రాకుండ ఉంటుందన్నారు.దేశం అభివృద్ధి చెందు తుంది. మా ప్రభుత్వం రైతులకు అన్ని విదాలుగా సహాయసహాకారాలు అందించడానికి మా ప్రభుత్వం ఎప్పుడు సిద్దంగా ఉంటుందన్నారు.గ్రామాల్లో తెలుగుదేశం పార్టి చేసిన అభివృద్ధి తప్ప మిగతా పార్టిలు చేసిన అభి వృద్ధి శూన్యమన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ యస్.కె నబి సాహెబ్,సీనియర్ టి.డి.పి నాయకులు కటారుకొండ మర్రిశ్రీరాములుమాజీ జెడ్.పి.టి.సి మర్రి మోహన్‌రెడ్డి,, మండల టి.డి.పి అధ్యక్షులు దామోదర్‌నాయుడు,ప్రధాన కార్యదర్శి గురుస్వామి, తెలుగుయువత అధ్యక్షులు బొంతిరాళ్ల రఫీసాహెబ్, సర్పంచులు షహనాబీ, రవిమోహన్, నక్కిలెనిన్, నాయకులు సురేశు గౌడు,లక్ష్మినారయణ, మోహన్‌రెడ్డి, రవి,సోమలింగన్నగౌడు,ఒమేశుగౌడు, చక్రపాణి నాయుడు, శివరాముడు తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల రహదారి హనుమాన్ జంక్షన్ అవుతుంది : ఎమ్మెల్యే



**- దేవాలయాల అభివృద్ధికి సహాకరిస్తా**

**నందికొట్కూరు,నవంబరు 3,ప్రభాతవార్త:** నంద్యాల రహదారి వెంట శ్రీఆంజనేయస్వామి విగ్రహాల ఏర్పాటుతో హనుమాన్ జంక్షన్ అవుతుందని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. సోమవారం మిడుతూరు బాట వద్ద నూతనంగా నిర్మించిన శ్రీబాల ఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్యే, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగి(పోలీసు) అయిన బజారు యాదవ్ ఈ ప్రాంతం కాకపోయినప్పటికి ఇక్కడ వివాహం చేసుకున్న ఆయన మిడుతూరు బాటలో వెలసిన శ్రీబాల ఆంజేయస్వామి దేవాలయం నిర్మించాలన్న సంకల్పంతో ఆయన తీసుకున్న నిర్ణయం చాల గొప్పదని తన వంతుగా ఏ సహాయం కావాలన్న చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. నూతన గుడికి నీటి కొరత ఉందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన 10 రోజులలో బోరు వేయించి సమస్య పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. అల్లూరులో నూతనంగా శ్రీరాములవారి ఆలయం నిర్మాణం చేపట్టామని దానిని వేదపండితులు మల్లికార్జున శర్మ పరిశీలించాలని ఎమ్మెల్యే తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ దేవాలయాల పర్యవేక్షణకు కమిటీ ఏర్పాటు చేస్తున్నదన్నారు. అనంతరం మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతు దేవాలయం నిర్మించాలంటే చాల సమయం పడుతుందని కాని ఇక్కడ సంవత్సర కాలంలోనే ఆలయం నిర్మించి ప్రతిష్ట మహోత్సవం జరగడం హార్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు మల్లికార్జు శర్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, తహాసిల్దార్ బి.శ్రీనువాసులు, టిడిపి నాయకులు రమేష్‌రెడ్డి, గుండం రమణారెడ్డి, గుండం నాగేశ్వర్‌రెడ్డి, బిజెపి నాయకులు చల్లాదామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాటిపాడు గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

**జూపాడుబంగ్లా,నవంబరు 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాటిపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు సేవా కేంద్రం ను నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు సచివాలయం, రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అంధించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, మన్సూర్, గోరిసాహెబ్, లక్ష్మణ్‌గౌడ్, శ్రీనువాస్‌గౌడ్, పిఎస్‌సిఎస్ శ్రీనువాసులు, గుండం రమణారెడ్డి, నారాయణరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, శవేఖర్‌గౌడ్, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



**తర్తూరులో హార్వేస్టర్ ప్రారంభం :** మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో సబ్సిడితో మంజూరు అయిన నూతన హార్వేస్టర్ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.15 వేల చెక్కును లబ్దిదారుడు శ్రీనివాసుగౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సెంటరులో 100శాతం విద్యార్దులు ఉండేలా చూడాలి



**కోవెలకుంట్ల, నవంబరు 3,ప్రభాతవార్త**

అంగన్‌వాడీ సెంటర్ల యందు చిన్నారులు 100శాతబము హాజరు అయ్యేలా చూడాలని రాష్ట్ర రోడ్డు భవనాలు,పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అదేశించారు. సోమవారము నియోజక వర్గంలోని మండల కేంద్రమైన సంజామల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని మంత్రి బిసి జనార్ధనరెడ్డి అకస్మికంగా తనికీ చేశారు.ఈసందర్బముగా మంత్రి మాట్లాడుతూ సెంటరు నందు చిన్నారులు తక్కువగా ఉన్న విషయాన్ని గమనించి ఇక్కడ ఉన్న చిన్నారులు 100శాతము సెంటరు వచ్చేలా చూడాలని చెప్పారు. అలాగే ఇక్కడ మౌళిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని అదికారులకు మంత్రి అదేశాలు జారీ చేశారు. అంగన్‌వాడీ పాఠశాల్లో 15రోజుల్లో అవసరమైన కనీస మౌళిక సదుపాయలుకల్పించాలని మండల విద్యాశాఖాదికారిని మంత్రి అదేశించారు.కార్యక్రమంలో ఈఓపిర్డి రాదికారెడ్డి యంపిడిఓ సాల్మోన్ యంఈఓ, ఇతర శాఖాదికారులు పాల్గొన్నారు.

# 2025 డిసెంబర్, 13న అన్ని కోర్టు ప్రాంగణంలలో.. జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును



**కర్నూలు నవంబర్ 03 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా న్యాయ సేవాదికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి జి. కబర్ధి సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఎక్సైజ్ అధికారులతో జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో పెండింగ్ ఉన్న కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గవర్నమెంట్ జి. ఓ. 417 ప్రకారం కాంపౌండ్ ఎక్సైజ్ కేసులను పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు. జాతీయ లోక్ అదాలత్ ను డిసెంబర్ 13 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి. రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు మంజుల, చంద్రశేఖర్లు పాల్గొన్నారు.

# యాగంటి ఎర్రమల గిరిపై కార్తీకపౌర్ణమి వేడుకలకు సిద్ధం

**-మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**బనగానపల్లె, నవంబరు 3,ప్రభాతవార్తః**



కార్తీకమహోత ్సవం పురస్క రించుకొని ఈనెల 5 యాగంటి శ్రీఉమామహేశ్వరస్వామి సన్నిధిలో కార్తీక పౌర్ణమి రోజు నిత్యం వెలిగే ఆకాశ దీపం, భక్తులు వెలగించే లక్ష్యదీపోత ్సవం వెలుగులతో పాటు ఎర్రమల కొండల్లోని ఎగువన ఉన్న పశ్చిమ పర్వతస్థానాల్లో ఆకాశమ హాదీపోత ్సవం వెలుగుతో అలరారనుంది. ఉమామహేశ్వరస్వామి ప్రియ భక్తుడు, క్షేత్రం అభివృద్ధికి అహోర్నిశలు తపించే పాణ్యం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఈక్షేత్రంలో ప్రతియేడాది అరుణాచలంలో వెలిగే జ్యోతి ఉత్సవం తరహాలో కార్తీక పౌర్ణమి రోజు అఖండజ్యోతి వెలిగేలా 2022లో ఏర్పాటు చేశారు. 5న పౌర్ణమిరోజు సాయంత్రం 5.30 గంటలకు యర్రమల గిరుల్లో ఆకాశదీపం దేదిప ్యమానంగా వెలగనుంది. కార్యక్రమానికి సంబంధించి సోమవారం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆయన సతీమణి ఉమామహేశ్వరమ్మలు మహాదీపోత్సవం వద్ద అన్నిఏర్పాట్లు పూర్తిచేశారు.

# పట్టపగలే ఇంట్లో చోరీ..

**- బంగారు నగలు ఎత్తుకెళ్లిన దుండగులు**

**బనగానపల్లె, నవంబరు 3, ప్రభాతవార్తః** బనగానపల్లె పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలో నివాసం ఉంటున్న నాగరాజు అనే ఉపాధ్యాయుడు ఇంట్లో పట్టపగలే చోరీ జరిగింది. ఇందులో దుండగులు ఇంటికున్న తాళాలు పగలగొట్టి ఇంట్లో చొరబడి 15 తులాల బంగారు నగలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు వాపోయారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎన్‌జిఓ కాలనీలోని ఓంశాంతి వద్ద నివాసం ఉంటున్న నాగరాజు యాగంటిపల్లె ప్రభుత్వపాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారని రోజుమాదిరిగానే పాఠశాలకు వెళ్లగా ఆయన భార్య కార్తీకసోమవారం కావడంతో దైవదర్శం కోసం ఇంటికి తాళం వేసి యాగంటి క్షేత్రానికి వెళ్లారని ఇదే అదునుగా భావించిన దుండగులు ఇంటితాళం పగలగొట్టి ఇంట్లో చొరబడి బంగారు నగలు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నాగరాజు ఫిర్యాదుమేరకు డాగ్‌స్క్వాడ్‌ను రప్పించి ఛోరీ ప్రాంతాన్ని జల్లడ పట్టామని మాకు లభించిన అధారాలతో నిందితుల కోసం గాలింపు చేపట్టినట్లు పట్టణ సిఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.